# గొందిపథం

ఊరూ వాడా ఆదమరచి నిద్రపోతున్న వేళ.

ఉలిపికట్టెలాగ భోరున ఏడుస్తోందొక ఊరకుక్క మోరపైకెత్తి—

ఊళ్ళో బొడ్డు రాయికాడ.

అటు ఊరు; ఇటువాడ—నడుమ వంతెనలేని వాగు—మసక చీకట్లో మకుటం లేని మహారాజులా హోమీ యిస్తోంది—ఊరూ వాడా ఏకమయ్యే ప్రమాదం ఏ మాత్రం లేదని.

ఊరకుక్కకు సానుభూతిగా హీనస్వరంతో మొరిగింది బక్కచిక్కిన వాడకుక్క వాగు దరికొచ్చి.

అందాక వాగు మడుగులోకి ఒడ్డు మించి మట్టిగడ్డలు విసురుతున్న ఆకారం దిగ్గున లేవడంతో-తప్పు చేసిన దానిలా పరుగుతీసింది వాడకుక్క.

"సీ జిమ్మదియ్య, నీకే వాయవొచ్చిందే"... అంటూ దాన్ని తరుముకొస్తున్న ఆకారం సత్తువకొద్దీ రాయి విసిరింది.

నిండుకుండ భళ్ళుమన్న శబ్దం విని ఉలికిపడి లేవాడు నర్సిగాడు.

(క్షమించాలి పాఠకులు. నర్సిగాడి అసలు పేరు నర్సింహులు కాదనడానికి నేనెవర్ని? కాకపోతే-ఆ పేరు పెట్టిన వాడి తల్లికూడ అలాగే పిలుస్తోంది గనక...)

"నువ్వడ్డం లేరా నర్సిగా-దాని కాళ్ళిరగ్గొట్టా లియ్యాల"-అంటూ గట్టు తగిలి పడబోయిన తల్లిని పట్టుకున్నాడు నర్సిగాడు.

"ఊరువూరే;వాడ వాడే! కాపుకుక్కేడిస్తం దనుకో-కూలికుక్కేడవొచ్చా! దానికీ దీనికీ పొత్తేంటే అంట"-తిన్నదరక్క అదేడిస్తే-తిండిదొరక్క ఇదేడిస్తం దనుకో. అందుకని బంగారంలాంటి కుండ పగలగొడ తావా"-తల్లిని కుక్కిమంచంలో కూర్చోబెట్టేడు.

"బోడికుండ...బంగారం కుండైతే-పెంకులేరు కెళ్ళి శెట్టిగారి కొట్లో తాకట్టెట్టుక్కోరా సన్నాసి"

"సచ్చే రోజొచ్చిందిగదే నీతో"-పై పంచె విదిలించి విసురుగా వెళ్ళేడు నర్సిగాడు గుడ్సెలోకి.

* * * *

ఆ చేతిలో కాగడా!

ఈ చేతిలో డబ్బా!

రూపు దాల్చిన మృత్యువులా-దాపూకొచ్చిన ఆకారాన్ని గుర్తుపట్టేడు వెంకటాద్రి.

"రావులమ్మా"...అరిచాననుకున్నాడు.

కానీ, ఆ కేక మంచం దాటి వినిపించలేదెవరికీ.

"రావులమ్మని కాదురా; నీ చావులమ్మని"-అంటూ డబ్బా ఎత్తి వొంచి పట్టుకుంది.

తడిసిపోతున్నాడు వెంకటాద్రి-కిరోసిన్ వానలో.

మెరిసిపోతోంది రావులమ్మ-కాగడా కాంతిలో.

కూలి డబ్బుల్లో పావలా ఎక్కువేసియిస్తే-పాదాభివందనం చేసే పేదరాల్ని చూచి-పెద్దకాపు. భయంతో దద్దరిల్లి పోతున్నాడంటే-మెడగాయ మీద తలకాయ ఉన్నవాడెవడూ నమ్మడు.

కానీ...ఇది సత్యం.

వారం వర్జ్యం చూడకుండా-అడిగిందే తడవుగా కూలి డబ్బిస్తే చాలు-"దండాలు దొరా" అంటూ కాపు దొర కాళ్ళను కళ్ళకద్దుకొనే రావులమ్మ-మహిషాసుర మర్దనిగా మారిందంటే-ఆమె నెరిగిన ఏ ఆడదీ నమ్మదు.

కాకపోతే...అంత చావుకేక పెడతాడా వెంకటాద్రి!

ఆ కేక విన్న బర్రెలు, గొర్రెలు బిర్ర బిగుసుకుపోగా-చెట్టు మీద పిట్టలు రెక్కలు కట్టేసుకోగా-

## జాగర్లమూడి సాంబశివరావు

ఇసప్పెట్టె గదిలో-ఇల్లాలి పక్కలో-ఉలిక్కిపడిలేచిన సింహాద్రి పరుగు పరుగున పశువుల కొట్టం చేరు కున్నాడు.

శ్వాస ఆడక, మాట పెగలక, తెరిచీ తెరవని కళ్ళలోంచి భయాన్ని కక్కుతున్న తండ్రిని తట్టిలేపేడు తత్తరపాటుతో.

"వొచ్చావంట్రా నాయనా!పట్టుకోరా...దాన్ని. నా పైన కిర్సనాయిలు పోసి నిప్పెట్టబోయిందిరా నాయనా"- రొప్పుతున్నాడు వెంకటాద్రి.

జంపన పెద్దిరాజు
స్మారకకథల పోటీలో
కన్సొలేషన్ బహుమతి
రు.116 గెలుపొందిన రచన

## రచయిత స్వపరిచయం



జననం: 1940, అంకిరెడ్డిపాలెం (గుంటూరు దగ్గర)లో; అర్థాంగి విజయలక్ష్మి, పిల్లలు గాయత్రీదేవి, రాధారాణి, రాజాజీలతో ఒంగోలులో నివాసం. గుంటూరు హిందూ కాలేజీ హైస్కూలులో చదివిన దానికంటె- స్వగ్రామంలో ఐదో తరగతిదాక ఆంగ్లం రాని వెంకటరెడ్డి పంతులుగారి దగ్గర నేర్చిన తెలుగే నా కలం వెలుగు. కవిరాజు శ్రీ త్రిపురనేని రచనల రుచితో, మూఢనమ్మకాలపై కసితో- కలంపట్టి, 'భారతమిత్ర' వారపత్రిక సహకారంతో కథల సంపుటి 'లోకం పోకడ' వెలువరించాను.

గ్రామంలో 'బాపూజీ సేవక్ సమాజ్' పేరుతో హరిజన సేవా కార్యక్రమాలు ప్రారంభించి- మంచినీటి బావికీ స్వతంత్రం ప్రకటింపజేసిన- ఆనాటి మా శాంతియుత పోరాటమే- ఈ కథకు పిసలైన ప్రేరణ.

ఆచార్య రంగాజీ ప్రభావానికి లోనై గుంటూరులో 'గుంటూరు న్యూస్'- హైదరాబాద్‌లో 'బహుజన', నెల్లూరులో'విజయభేరి', ఒంగోలులో 'కాలమేఘం' వారపత్రికల సంపాదకుడుగా పనిచేశాను. అభిసారిక, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, స్నేహ, జాగృతి, నెల్లూరు కాలింగ్, ఆంధ్రభూమి (దినపత్రిక)లలో గేయాలు, కథలు అచ్చయ్యాయి. కర్నాటక (బళ్ళారి జిల్లా)లోని 'దోనిమలై' తెలుగు విజ్ఞాన సమితి 6వ వార్షికోత్సవం సందర్భంగా 1981 ఏప్రిల్ ఉగాదికి నిర్వహించిన చిన్న కథల పోటీలో నా 'ఎర్ర టవలు' కథకు తృతీయ బహుమతి లభించింది.

— జాగర్లమూడి సాంబశివరావు,
ఒంగోలు.

తండ్రికేదో పీడకల వచ్చిందని గ్రహించిన సింహాద్రి, మంచం క్రిందున్న మంచినీళ్ళ చెంబును తండ్రికి అందిస్తూ-

"వెల్లకిల పడుకుంటే-పీడకలలు రాకేం చేస్తయ్. ఒత్తిగిలి పడుకో. మాంచి నిద్ర పాడుచేసేవు" అని... దుప్పటికప్పి వెళ్ళిపోయాడు.

సిగ్గుతో చచ్చిపోయినంత పనైంది వెంకటాద్రికి.

అటు పొర్లేదు;ఇటు పొర్లేదు.

నిద్రపట్టి చస్తేనా!

కన్నుమూసినా తెరిచినా...మనసు దాన్ని మర్చిపోతేనా!

ఇంత బతుకూ బతికి ఇంకెనుక...అన్నట్టు-

ఊరికి పెత్తందారై వుండి-ఒక వాడదాన్ని, మొగుడు లేనిదాన్ని, పైగా తన కూలిదాన్ని కలలో మాచి హడలి పోతున్నాడంటే-పేరున్న పెత్తందారెవడూ నమ్మడు.

ఆ కూలిముండ...అందునా అంటరానిది...

తన చొక్కా పట్టుకొని-

'నీ అంతుసూత్తనారే'-అని

హెచ్చరించిందని ఐనవాళ్ళకెవరికైనా

చెప్పుకొంటే-కాస్త

ఓదార్పు పొంది ధైర్యం పుంజుకొనే వాడేమో వెంకటాద్రి.

కానీ...తర్వాత ఐన వాళ్ళముందు తన గతేమిటి?

పూచికపుల్ల విలువ చేస్తాడా!

ఇలాంటి విషయాలు మూడోమనిషికి తెలిస్తే-

వాలుగో వాలుక నడివీధి కెక్కినట్లే!

అది...ఆ ఒక్క హెచ్చరికతో తనని వదిలేస్తుందనుకోవడం లేదు వెంకటాద్రి.

ఏ చెట్టుకాడ...గట్టుకాడ...ఎదురైనా-ఎర్ర కళ్ళతో ఎదురొస్తోంది తొణక్కుండా బెణక్కుండా. ఎందుకొచ్చిన గొడవ-అని తప్పుకుపోతున్నాడు-తనే తలొంచుకుని.

అలాంటి సమయాల్లో తన ప్రక్కన ఇంకెవరైనా ఉంటే...? అది నోరుజారి ఇంకేమైనా...అంటే?

తన పరువేమైపోను! బ్రతుకేమైపోను?

మంచికుక్కను చంపాలంటే-దానికి పిచ్చి పట్టిందని ప్రచారం చెయ్యాలన్న సూక్తి గుర్తొచ్చింది వెంకటాద్రికి.

కానీ-అంతమాత్రాన నోరు మూసుకుని వూరుకుంటుందా వూరు?

ఊళ్ళో ఎవరిజోలికీ రాని రావులమ్మ-ఆయన్నే ఎందుకు పట్టుకున్నట్టూ? అని ఆరాతీస్తే...

ఐనా...తనకింత పిరికితనమేంటి?

కూటికి గతిలేని కులం తక్కువ కూలిముండ-ఏమీ చెయ్యలేక ఏదో వాగితే-ఇంత ఇదైపోవాలా!

చేబ్రోలు పొగాకు చుట్ట ముట్టించి గుప్పగుప్పన పొగరేగేదు వెంకటాద్రి.

వేడెక్కిన మెదడులో వెయ్యి బల్బుల కాంతితో మెరిసిందేదో!

తనకీ దానికీ జరిగిన రగడ మూడో కంటివాడికీ, చెవివాడికీ తెలియదని తేలిపోయింది.

జరిగింది జరిగినట్లు రావులమ్మ-తన కొడుక్కి తెలిపి వుంటే-వాడు తనకాడ పాలేరుగా ఉండేవాడా! ఆడుతూ పాడుతూ కాలుజారి చెరువులో పడిన తనముద్దుల మనుమరాల్ని రక్షించేవాడా!

వాడే-తనకిక దిక్కూ మొక్కూ.

వాడికి తనెంత చెపితే అంత!

'నంది'ని చూపించి 'పంది' అనరా-అంటే-ఎందుకు దొరా? అనడు. తనమాటంటే వాడికి వేదం.

"దాన్నిగదరగ-నీయమ్మకు దెయ్యం పట్టిందిరోరేయ్! పక్కూర్లో పకీరయ్య కాడికి తోలుకెళ్ళరా"-అనగానే "సిత్తందొరా" అంటూ చేతులు పిసుక్కుంటాడు.

పదో పరకో వాడి చేతిలో పడేస్తే-

ఊబి నేలమీద మోకాటిలోతు బురదలో-దెయ్యాలు పట్టిన వాళ్ళని పరుగెత్తిస్తూ, కొరడాతో చావబాదే పకీరయ్య చేతుల్లో దానిపీడ వదిలిపోతుంది.

చివరంతా కాలిన చేబ్రోలు పొగాకు చుట్టను కాలి చెప్పుక్రింద నొక్కేసి-నీళ్ళు పుక్కిలించి, కేకరించి వుమ్మేసి-గుండె నిబ్బరంతో వెల్లకిలా పడుకొని చుక్కల్లోకి చూస్తున్నాడు వెంకటాద్రి.



* * *

గుడిసెలో తొంగుంటున్నాడన్న మాటేగాని-వర్ణిగాడి మనసంతా తల్లిచుట్టూ తిరుగుతోంది.

తండ్రి పోయినప్పట్నుంచి రెక్కలుముక్కలు చేసుకుంటూ పెంచి పెద్దచేసిన తల్లే-తనమీద [illegible]-తనని తాను శిక్షించుకుంటోంది.

ఒక్క ముద్దకంటె ఎక్కువ తినదు

ఒక్క గుక్కకంటె ఎక్కువ తాగదు.

ఎద్దు చాకిరి చేసే మనిషి ఎముకలగూడై పోయింది. పెదకాపుకాడ పాలేరు పని మానెయ్యమని ఒకటే పోరు. ఎందుకే? అంటే ఏమీ చెప్పదు.

నలుగురూ కూడినచోట చేరి, పెత్తందార్లమీద దుమ్మెత్తి పోస్తుంది.

పిచ్చిపట్టిందని కొందరూ...

దెయ్యం పట్టిందని కొందరూ...

ఎవరు ఏ సలహా యిచ్చినా-ఊ కొట్టి ఊరు కొంటు న్నాడంతే!

గ్రామ పెద్ద వెంకటాద్రిగారు పెద్ద మనసుతో, ఆచార్లుగారికి చెప్పి మందులు ఇప్పించే ఏర్పాటు చేయిం చినా-ఏం లాభం?

ఇచ్చిన మందుల్ని విసిరి పారేయటం...

నలుగురూ పట్టుకొని నోట్లోవేసిన మాత్రల్ని వాంతి చేసుకోవటం- -


''రోగం కాదిది దోషం''అన్నాడు ఆచార్లు. ఏమిటి తనదోషం?

ఆ రోజు...

పెదకాపుగారి మనుమరాలు చెర్లోపడితే దూకి రక్షిం చాడు.

ఊరంతా మెచ్చుకుంటూవుంటే...

''తప్పుగాదంట్రాకొడక! మారాజుల పిల్లని తాకి మైలపడొచ్చావా! ఎల్లిపో-మారాజుల్లోనే కల్సిపో''- అంటూ గుడిసె తడిక మూసేసి లోపల ముడుచుకుంది




తనని లోనికి రానీయకుండా.

అదుగో...ఆ నాటినుంచే...సరిగా ముద్ద తినదు; సద్దుమానదు.

మొన్నటికి మొన్న మంచినీళ్ళ బావికాడ ఎంత రగడ!

చిన్న దొర సింహాద్రి మంచోడుగాబట్టి మాటల్తో పోనిచ్చాడు.

అసలు దీన్నెవరు పొమ్మన్నారంట బుంగెత్తుకొని బావికాడకి?

పోతే పోయింది...

అందరికి మల్లే ఎడంగా నిలబడి ఏడవక దొర మీదకెగబడితే వూరుకుంటాడేంటి?

చిన్న దొరకొచ్చిన కోపానికి వాడవాడంతా పస్తుల్తో చావాల్సొచ్చేది-పెద్దదొర నోరు చేసుకోకపోతే!

''రేయ్...పాలేరు నాయాళ్ళారా! రేపట్నుంచి కూలి ముండలకీ, ముండాకొడుకులుకీ చుక్క నీళ్ళు పోస్తే ఊరుకోను''...అంటూ ఆర్డరు వేసేడు చిన్న దొర.

ఊరంతా...ఊకొట్టింది దొరమాటకి, మర్నాడు వాడ గుడిసెల్లో-పొయ్యిలో పిల్లిలేస్తే వొట్టు!

వాడ బావినీళ్ళు వాడకానికి తప్ప-ఉసుకుకీ, ఎసురుకీ పనికిరావాయె!

''వాళ్ళు కూళ్ళొందుకోకపోతే-కూలికొచ్చేదెట్టా!

మన పొలాల పన్లు జరిగేదెట్టా! ఆ పిచ్చిదాని మాటలకేమొచ్చె''-అంటూ చిన్నదొరని చల్లార్చేడు పేద్ద దొర.

ఇంత జరిగినా దీని వాగుడు ఆగితేనా!

''పిచ్చి సన్నాసి-యిడికేం తెల్సు దొర్లబతుకు!

ఎంతకాలం తినిబతకాలేంటి ఎంగిలి మెతుకు-కుక్క'' మంచంలోంచి గొణుగుతున్న తల్లి మాటలు విని-''ఇదీ వరస. ఆచార్లుగారన్నట్టు దీనికి గాంధీ దెయ్యం పట్టినట్టే వుంది''-అనుకున్నాడు నర్సిగాడు.

* * *






పై బొమ్మకు సరిపోయేలా మీరు కూడా వ్యాఖ్యలు కార్డుపై వ్రాసి పంపండి. వుపయోగించిన వాటికి పారితోషికం వుంటుంది. MARUTI PRIYA, 6, Saravan St., Madras-17

ఆచార్లు ఆవిధంగా అన్నాడు అంటే- ఆ రోజు బావికాడ జరిగిన రగడ కళ్ళారా చూశాడన్న మాట!

''పక్కసుక్క నీల్లుపోయేదొర. కూడొండుకోని కూలికెల్లిపోవాల''-అంటూ సింహాద్రిని దయనీయంగా వేడుకుంటున్నారు కూలి వనితలు.

ఇత్తడి కడవలో ముంజేయి ముంచితీసి, వాళ్ళమట్టి కడవల్లో వ్రేళ్ళ కొసలనుంచి బిందువుల్ని విడుస్తూ- ''సుక్కలేగా ఆడిగేరు; సూసుకోండి పోసేను''- అన్నాడు సింహాద్రి వెకిలిగా నవ్వుతూ.

ఎరుపెక్కిన కళ్ళతోముందుకొచ్చి-''సుక్కలొద్దు నాకు. కడవనిండా పొయ్''...అంది రావులమ్మ.

''నీ జీతగాణ్ణనుకున్నావంటే...'' అన్నాడు సింహాద్రి.

''జీతగాడివో బానిసోడివో-మీ తాతముత్తాతల కాలంనించి సాగుతున్నతంతేగదా యిది.''

''పొగురెక్కిందేమే నీకు?''

''ఆ పొగురేవుంటే-ఏమే అనగానే-ఏందిరా-అనే దాన్ని.''

''ఏందే నీయవ్వ-మాటకుమాట అనేస్తున్నావ్''- అంటూనే కాలెత్తేడు సింహాద్రి.

ఆమె పట్టుకున్న మట్టికడవ వెయ్యి ముక్కలైంది. నేలమీద పడివున్న ఆమెపైకి ఒంటికాలిపై దూక బోతున్న సింహాద్రిని-సమీపాన పొదలో ఉత్తరేణి ఆకులు సేకరిస్తున్న ఆచార్లు గమనించి పెద్ద కేకపెట్టాడు ''ఆగు సింహాద్రీ'' అని.

ఆచార్లు సమయానికి అక్కడ లేకపోతే-అక్కడేమి జరిగివుండేదో-ఆ తర్వాత ఆ వూరు ఏ చరిత్రకెక్కి వుండేదో!

ఆచార్లుకు విప్లవమంటే ఏమిటో-అదెలా పుడు తుందో ఆనాడే తెలిసింది.

ఆ రాత్రే అతనికి మరో విషయం కూడా తెలిసింది

ఏదో ఆయుర్వేద ఔషధం కోసం-వెన్నెల్లో ఆర బోసిన మూలికలను సేకరించడానికి డాబాపైకి వెళ్ళేడు ఆచార్లు.

వీధిలో ఎవరో గొణుగుతున్నట్లు-గొణుగుతూ వణుకుతున్నట్లు తోచిందాయనకి.

వీధిలోకి చూస్తే-ఎత్తయిన దిమ్మపై ఊత కర్రతో వెన్నెల్లో తడిసిపోతున్న బోసి నవ్వుల తాత కనిపించాడు.

ఆశ్చర్యంతో గబగబ డాబాదిగి పోయిన ఆచార్లుకి మాటలు వినిపించాయి.

''ఇంకోసారి పుడితే-మాలోనే పుడతానని మాటిచ్చా వంట! పొద్దయ్యా పెద్దాయన! తాగటానికి నీల్లు దొరక్క అన్నేయంగా సచ్చిపోతావ్. నా మాటిని-మా కాపుదొర్ల కొంపలో యిల్లేకపోతే-కొట్టంలో గొడ్డువై పుట్టు. నీ బొమ్మిక్కడ నిలబెట్టింది దొర్లేగాబట్టి''-

గాంధీ బొమ్మ వెనుక దిమ్మను ఆనుకుని కూర్చున్న రావులమ్మ మాటలు వింటూ-నిశ్చేష్టుడయ్యాడు ఆచార్లు.

''ఇదుగో పెద్దాయనా! మళ్ళీ నువ్వు పుట్టేదాక మా బతుకిట్టాగే ఉంటాదనుకుంటావేమో! సూత్తావుగా నువ్వే రేపో-ఎల్లుండో!''-అంటూ లేచి గాంధీ పాదాలను



## 'లియో' బహుమతులు

హౌసింగ్ ప్లాట్ ప్రమోటర్స్‌గా మద్రాసులో పేరెన్నిక గన్న 'లియోరియల్ ఎస్టేట్స్' సంస్థ తన ఖాతాదారుల కోసం గతంలో ప్రకటించిన కొత్త సంవత్సర బహుమతు లను ఇటీవల టి.నగర్‌లోని జైన్ స్కూలులో పంచి పెట్టింది. ఈ స్కీము క్రింద మొత్తం 45 వేల రూపాయిలు విలువచేసే బహుమతులను ఖాతాదారు లలో విజేతలకు పంచిపెట్టడం జరిగింది. మొదటి బహుమతిగా ప్రకటించిన టి.వి.ఎస్ - సుజుకి మోటార్ సైకిల్‌ను పల్లవన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో కండక్టర్‌గా చేస్తున్న శ్రీ ఎం. గణేశన్ గెలుచుకున్నారు. సినీ దర్శకుడు శ్రీ భారతీరాజా విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. తమిళ సినీ నటి జయశ్రీ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పై ఫోటోలో శ్రీ గణేశన్‌కు శ్రీ భారతీరాజా బహుమతి అందచేస్తున్నారు. కుడిపక్క 'లియో' మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె.జి.ఎం. ముత్తు.

భక్తిలో తాకి-''అంటుకున్నానుగా నిన్ను; మైలపడ్డావుగా నువ్వు''-నవ్వసాగింది బిగ్గరగా.

కుక్కలు రెండు భీకరంగా అరుస్తూ...ఆమె వెంట పడటంతో-పరుగుతీసింది పడుతూ లేస్తూ.

అప్పుడనుకున్నాడు ఆచార్లు-రావులమ్మకి గాంధీ దెయ్యం పట్టిందని.

* * * *

క్రౌర్యం గూడుకట్టిన పకీరయ్య కళ్ళను చూస్తేనే-దయ్యాలు వేదాల్ని వల్లిస్తాయంటాడు వెంకటాద్రి.

అలాంటి పకీరయ్య చేతిలో-జర్రిపోతులాంటి మర్రిల కుచ్చుల కొరడా కనిపిస్తే?

ఊబినేలపై ఉరుకులు-పరుగులు.

మోకాటిలోతు బురదలో కన్నీటి వరదలు.

కన్నవాళ్ళను తలుచుకునే హాహాకారాలు.

కనుల పండుగ-వీనుల విందు అనుభవిస్తున్నాడు వెంకటాద్రి.

రైక చినిగేలా రావులమ్మ వీపు మీద కొరడా దెబ్బ-దెబ్బ మీదదెబ్బ-ఛెళ్ ఛెళ్.

నల్లని నున్నని గుండ్రని... ఆ జబ్బపై కసిగా తొంగిచూస్తున్న రక్తపు చుక్కలు రుచులూరించాయి వెంకటాద్రికి.

ఆ నాడు తనగోళ్ళు కూడ అక్కడే...చవిచూచేయి రావులమ్మ రక్తాన్ని.

తిడుతోందామె పకీరయ్యని తీవ్రంగా.

ఆ నాడు తనని కూడ ఇలాగే...

చటుక్కున పళ్ళతో దాని పెదవిపై కాటేసి నోరు మూయించాడానాడు.

ఎదురు తిరిగిన రావులమ్మ రొమ్ములపై కొరడా నాట్యమాడుతుంటే-నరాలు జివ్వుమన్నట్లయింది వెంకటాద్రికి.

ఇంతలోనే-వడిసెల రువ్విన రాయిలా ఒక్క విసురున వచ్చి అతని మీదపడింది రావులమ్మ.

ఛెళ్...ఛెళ్...

ఆడపులి పంజా దెబ్బతిన్న అడవిదున్నలా పరుగు తీస్తున్నాడు వెంకటాద్రి.

నాటికీ నేటికీ వెంకటాద్రి ప్రవర్తనలో ఎంత మార్పు!

ఆనాడు గడ్డివామికాడ తన మీదపడిన రావులమ్మను- ఎంత భయంకరంగా బంధించాడంటే-

ఆమె కేకవేసి-కలుగులోని ఎలుక ప్రాణభీతితో బైట పడి, పొంచివున్న పామునోట చిక్కి ఆర్తనాదం చేసింది.

''అంటరాని దాన్ని దొరా'' అంది రావులమ్మ దీనంగా.

''అంటుకుంది నువ్వేకదే''-అన్నాడు వ్యంగ్యంగా. పరస్త్రీ అంటరానిదన్న జ్ఞానం-ఆ పశువుకు ఉండదని ఆమెకేం తెలుసు పాపం!

ఆమెకు తెలిసిందల్లా-ప్రొద్దుక్రుంకేదాక ఎద్దు చాకిరి చేసినందుకు బహుమతిగా పొయ్యిలోకి పొగకట్టెలు మోపు తీసికెళ్ళమన్న దొర మంచితనమే!

గడ్డివామిలోకి వెళ్ళి-ఆశకొద్దీ నడ్డివిరిగే మోపు కట్టు కుంది పాపం!


మోపును పైకెత్తినట్లే ఎత్తి జారవిడిచేడు కాపు.

బుస్సుమన్న శబ్దం; జర్రున చప్పుడు.

వెర్రికేకపెట్టి వెంకటాద్రిని వాటేసుకుని వెనక్కి లాగి వెల్లకిల పడిపోయింది రావులమ్మ.

చెత్తకుప్ప క్రింది నుంచి మెరుపువేగంతో గడ్డి వామిలోకి దూసుకెళ్ళింది కోడెత్రాచు.

కాపుదొరను కాపాడేనన్న సంతృప్తి-అయ్యో దొర మైలపడ్డాడే అన్న అసంతృప్తి-ఆమెను అతలాకులం




పాముకు కోరల్లో విషం వుంటే-వీడికి కళ్ళలో, పళ్ళలో, గోళ్ళలో కూడ విషమే-అనుకుంది వొంటిమీది నఖ, దంతక్షతాలను తడుముకుంటూ.

"కొత్తచీర కొత్త రైక కొనిస్తాలే-సంవత్సరాదికి"- అంటున్న కాపువైపు కసిగా నడిచి, కాలరు పట్టుకుంది.

"ఏం చేస్తావే! ఎలా చూస్తావే నా అంతు? గోలచేసి నా పరువు తీస్తావా? కట్టెపుల్లలు దొంగిలిస్తుంటే పట్టుకున్నానని టాంటాం వేసేనంటే..."

"థూ..."

వాడి మొహాన వుమ్మేసి వామి తడికను తన్నుకుంటూ వెళ్ళిపోయింది రావులమ్మ.

నాటినుంచి ఏ క్షణంలో ఏ ప్రళయం సృష్టిస్తుందోనని దిన దినగండంగా గడుపుతున్న వెంకటాద్రికి-

వెతకబోవని తీగలాగ తగిలింది రావులమ్మ.

పకీరయ్య చేతుల్లోంచి ఊహించని విధంగా తప్పించుకొని రావులమ్మ-మహాకాళిలా వెంటాడుతుంటే-ఎంత దూరమని పరుగెడుతాడు పాపం!-అలుపొచ్చి-తనగడ్డి వామిలోనే దాక్కున్నాడు.

వామిలోని పామును చూచి భయపడిన రావులమ్మో-యీ రావులమ్మ అనుకున్నాడు పాపం!

ఎప్పుడొచ్చిందో-వామి చుట్టూ తిరుగుతోంది రావులమ్మ-కాగడా పట్టుకొని.

వామిలో ఆ మూల పాము ప్రాకుతున్న శబ్దం చేస్తుంటే-

అలవోకగా నవ్వి-"అది మన పెంపుడు పామేగా!" అన్నాడు వెంకటాద్రి.

"ఎవుర్నీ కరవదా?" అంది అమాయకంగా.

"నన్నూ...నావాళ్ళనీ...నా అన్నవాళ్ళనీ కరిచేదైతే ఒరకనచ్చేవాడినా"...అంటూ వొంగేడు.

ఉలికిపాటున లేచిన రావులమ్మను ఉక్కు చేతుల్తో బంధించాడు. అంటరానితనంపై దారుణంగా దాడి చేసేడు.

ఆమె కేకవిని తారెత్తిన ఎలుక-పాముకు ఆహారమైన తర్వాతనే తెలిసిందామెకి-వెంకటాద్రిని పాము ఎందుకు కరవలేక పోతుందో!






స్పష్టంగా విన్పిస్తోంది వెంకటాద్రికి.

ఆ శబ్దమే అతగాడి ఆనవాలుగా భావించిన రావులమ్మ- అట్టహాసంగా నవ్వుతూ-కాగడా విసిరిందక్కడే!

బుసకొట్టి లేచింది త్రాచు.

భగ్గుమని మండింది జ్వాల.

"మంటలు...మంటలు..."ఊపిరాడక ఉక్కిరి బిక్కిరైన వాడిలా అరుస్తున్నాడు వెంకటాద్రి.

'మళ్ళీ కలవరిస్తున్నావేందయ్యా!" అంటూ తండ్రిని తట్టిలేపాడు సింహాద్రి.

"వారే నాయనా! ఆ ముండ మన గడ్డివామికి నిప్పెట్టేసిందిరా! మంటల్లో మన పాముకూడ మసైపోయిందిరా"...

"చాల్చాలేవయ్యా! లేచి కావడేసుకో. 'వాకు పొలం పనుంది"-విసుక్కుంటూ వెళ్ళేడు సింహాద్రి.

చచ్చేంత సిగ్గుతో కావడెత్తుకుని వీధిలో కొచ్చేడు వెంకటాద్రి. తొలి కోడికూసింది. ఇళ్ళలో ఇల్లాళ్ళులేచి అంట్లగిన్నెల చప్పుడు చేస్తున్నారు.

వాగుదాటి-వాడదాటుతున్న వెంకటాద్రికి గుండెలో దడ మొదలైంది.

ఇక్కడెక్కడన్నా-రావులమ్మ నక్కివుంటే...?

అడుగడుక్కీ ధైర్యాన్ని కూడదీసుకుంటూ-ఊరి పొలి మేరలో వున్న మంచినీటి బావిని సమీపించాడు.

చింతల తోపులోంచి తీతువు అరుపువినిపిస్తోంది. కావడి దింపి ఇత్తడి కడవ మెడకు ఉచ్చుబిగించి బావిలో చేదవేసేడు వెంకటాద్రి.

బుంగ బావిలో బుడుంగుమనగానే-బావి ప్రహారీ ప్రక్కన నక్కివున్న వాడకుక్క గుక్కపట్టి ఏడవసాగింది.

ఉలిక్కిపడ్డ వెంకటాద్రి బుంగను పైకి చేద బోయేడు వణికే చేతుల్తో.

బావిలోని బుంగ బరువుగా తోచి, తొంగి చూచిన వెంకటాద్రి కళ్ళుబైర్లు కమ్మేయి.

కడవ ప్రక్కనే తాడుకు తగులుకొని వుంది రావులమ్మ.

జరిగిన ఘోరానికి జడిసికాబోలు-చీకటికాంత చెల్లా చెదరైపోతోంది.

కళ్ళు నులుముకొని మళ్ళీతొంగి చూచేడు వెంకటాద్రి. "ఇప్పుడేమంటావురా వెంకటాద్రీ! ఈ బావి మీదా మాదా!" అని రావులమ్మ వెక్కిరిస్తున్నట్లు తోచి-తాడు కాళ్ళకు అడ్డంపడగా-చావుకేక పెట్టేడు దిక్కులు పిక్కటిల్లేట్టు.

అందాక గుక్కపట్టి ఏడుస్తున్న వాడకుక్క మౌన ముద్రతో బావిచుట్టూ తిరగసాగింది తృప్తిగా.

# 1987 ప్రభవ ఉగాది మినీ కథల పోటీ

## 12 కథలకు 12 x 300 — రూ.3600/-
## 6 x 150 కథలకు రూ.900/- కన్సొలేషన్ బహుమతులు

### తెలుగు కళాసమితి, న్యూజెర్సీ ఆధ్వర్యాన

అమెరికాలో నివశిస్తున్న తెలుగువారు తమ మాతృభాష మీద ప్రేమతో తెలుగు రచయితలపై అభిమానంతో వారిని ప్రోత్సహించడానికి మినీ కథల పోటీని 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక ద్వారా నిర్వహించాలని నిశ్చయించారు. ఈ కథలన్నీ ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో ముందుగా అచ్చవుతాయి. కథ వారపత్రిక పేజీ (1/4 డెమ్మీ) సైజులో అచ్చులో రెండు పేజీలకు ఎట్టి పరిస్థితిలోనూ మించరాదు. ఇతివృత్తం సామాజికం, శైలి సరళమైన భాషలో విదేశాలలో వున్న ఆంధ్రులకు ఆబాలగోపాలానికి అర్థమయే రీతిలో వుండాలి. ఈ కథలను తిరిగి 'తెలుగు కళాసమితి, న్యూజెర్సీ' ఆధ్వర్యాన వెలువడే హోమ్ మేగ్జైన్ "తెలుగు జ్యోతి"లో నెలకు ఒక కథ చొప్పున 18 మాసాలు 18 కథలు పునర్ముద్రితం అవుతాయి.

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ తరపున 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక నిర్వహించే మినీ కథల పోటీలో రచయిత్రులు, రచయితలు యితోధికంగా పాల్గొని తమ ఉత్తమ రచనలతో ఈ ప్రయత్నాన్ని సఫలం చేస్తారని ఆశిస్తున్నాము.

## 12 కథలకు ఒక్కొక్క కథకు రూ.300/- బహుమతి
## 6 కథలకు ఒక్కొక్క కథకు రూ.150/- కన్సొలేషన్ బహుమతి

పాటించవలసిన నిబంధనలు:

* కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి.
* కథలు అనుకరణ, అనువాదం కాదని తమ స్వంతమని హామీ రాతలో యివ్వాలి.
* బహుమతికి యోగ్యమైన కథల నిర్ణయంపై తుది తీర్పు ఎడిటర్‌దే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
* ఈ బహుమతులు రచయిత (త్రు)లకు అమెరికాలోని తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారు అందజేస్తున్నారు.
* ప్రచురణకు అంగీకరించని, పోటీలో బహుమతులు పొందని కథలను త్రిప్పిపంపడం సాధ్యం కాదు. స్టాంపులు అంటించిన కవర్లు జతపరచనక్కర్లేదు.
* కథ రాతలో 3 1/2 అర తావులకు మించి వుండరాదు.
* కలం పేరు వాడినప్పుడు విధిగా తమ అసలు పేరు, చిరునామా స్పష్టంగా వ్రాయాలి.
* ఈ కథలతోపాటు 12 మంచి కార్టూన్లకు రూ.50 బహుమతి ఇస్తాము. కార్టూన్లను ఆఫీసుకు వచ్చిన వాటి నుంచి స్వీకరిస్తాము. ఇవి 'తెలుగు జ్యోతి'లో ప్రకటిస్తారు.

రచయితలు, రచయిత్రులు తమ కథలను

**తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారి 1987 ప్రభవ ఉగాది "మినీ కథల పోటీ"కి 15—3—1987 తేదీ లోపుగా పంపాలి.**

ఎడిటర్
ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక,
పోస్టు బాక్సు నెం. 712
విజయవాడ — 520 010